తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
08 డిసెంబర్ 2024
పేజీలు : 08

# ప్రజా శ్రేయస్సే ప్రధాన 'సంకల్పం'..

- అభివృద్ధి చేయడమే నా 'ధ్యేయం'..
- ప్రజల ఆశీర్వాదంతో పనిచేస్తున్నా..
- ఏడాదిలో విరామ మెరుగకుండా అభివృద్ధికి కృషి చేశాను..
- ముఖ్యమంత్రి, మంత్రుల సహకారం మరువలేనిది..
- కోట్లాది రూపాయలు మంజూరు చేయించా..
- హామీలు ఇవ్వని సమస్యలు కూడా పరిష్కరిస్తున్నా..
- భూపాలపల్లి సమగ్రాభివృద్ధికి విశేష కృషి..
- రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువస్తా..
- సంపూర్ణంగా అభివృద్ధి చేసి చూపిస్తా
- అక్రమ ఆస్తుల మీద ఆశ లేదు..
- ధ్యాస అంతా ప్రజల సంక్షేమంపైనే..
- ఏడాది పాలనపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వ్యాఖ్యలు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజా శ్రేయస్సే నా ప్రధాన సంకల్పం.. అభివృద్ధి చేయడమే నా ధ్యేయం.. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా పదవి చేపట్టి పనిచేస్తున్నా.. ఏడాదిలో విరామ మెరుగకుండా అభివృద్ధికి కృషి చేశాను.. ముఖ్యమంత్రి, మంత్రుల సహకారం ఎన్నటికి మరువలేను వారి సహాయంతో నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి శనివారం నాటికి సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులపై చేయబోయే పనులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్లుప్తంగా వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ

ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిచి ఏడాది కాలం గడించిందని, దీనికి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాది కాలంలో ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గణపురం మండలం గాంధీనగర్ గుట్టపై ఉన్న 156 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు లీజ్ కు తీసుకుంటే దాన్ని క్యాన్సిల్ చేయించి, 60 ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. సుమారు రూ.3 కోట్లు మంజూరు చేయించి స్థానికంగా రోడ్లను, సైడ్ కాల్వలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 146 కోట్లతో గుట్టపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. భూపాలపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజిని ప్రారంభించడం జరిగిందని, భవన నిర్మాణం కోసం 26 కోట్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచడం జరిగిందని, ప్రభుత్వ వైద్య కాలేజీలో పలు విభాగాల్లో 36 వైద్య, మరో 40 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో 203 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలియజేశారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రూ.3 కోట్లతో సిటి స్కాన్ యంత్రాన్ని, మరికొన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం, నూతన మండలాలైనా టేకుమట్ల, గోరికొత్తపల్లి మండలాల్లో రూ.6 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో నూతన భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. బుద్దారం నుండి కొడవటంచ గ్రామానికి రూ.65 కోట్లతో డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రూ.18 కోట్లతో గణపురం మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.

నియోజకవర్గంలో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.10 కోట్లతో అన్ని గ్రామాలల్లో కమ్యూనిటీ హాల్స్, మహిళా సమాఖ్య భవనాలు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ఏంఆర్ఆర్ నిధుల నుండి రూ.50 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, కొడవటంచ ఆలయ అభివృద్ధికి రూ.15.12 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బుగులోని జాతరలో మెట్ల కోసం 150 లక్షలు, పాండవుల గుట్టకు 50 లక్షలు మంజూరు చేయించి పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గణపసముద్రం భీంగన్పూర్ ప్రాంతాలలో లిఫ్ట్ ఏర్పాటు చేసి మారుమూల మండలాలకు సాగునీరు మిగతా 2లో..

# గత పాలనలో దోపిడీయే

- ఏడాదిలో సబ్బండ వర్ణాలకు సంక్షేమం
- జనగామ పట్టణంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సభ



**జనగామ ప్రతినిధి, డిసెంబర్ 07(జనంసాక్షి ):** గత పదేండ్ల పాలనలో దోపిడీయే నడిచిందని, పాలన సాగలేదని జనగామా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో ఏర్పాటు చేసింది ప్రజా పాలన సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ.. ఎందరో ఆత్మ బలిదానాల పునాదుల మీద తెలంగాణ ఏర్పడిన తర్వాత గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అనుకున్నాము కానీ కల్వకుంట్ల కుటుంబం గద్దలగా రాష్ట్రంలో ఉన్న సంపదనంతా దోచుకుని దాచుకోవడానికి పది సంవత్సరాల సమయం వారికి సరిపోలేదు, హరీష్ రావు, కేటీఆర్ ఇద్దరు కలిసి దోచుకున్న సంపాదన అంతా ఇతర దేశాల్లో దాచి పెట్టారు. చెల్లె కవిత ఆడవారు చేయకూడని సారయి కేసులో జైలుకు వెళ్లి వచ్చింది, కెసిఆర్ మహారాజుల ఊహించుకొని వారి కుటుంబంలోని సభ్యులందరికీ పదవులు కట్టబెట్టి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలకు ముందు ఏవైతే ప్రజలకు వాగ్దానం చేశారో అవి తూచా తప్పకుండా సంవత్సరం లోపే చేసిన దమ్మున్న ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రైతులకు ఉచిత విద్యుత్. రైతుల రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం,500 కి గ్యాస్,యువతకు అరవై వేల ఉద్యోగాలు, పేదలకు ఉచిత వైద్యం కోసం పదిలక్షల ఆరోగ్యశ్రీ, మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.గురుకుల పాఠశాలలో 40 శాతం కాస్మొటిక్ %ű% డైట్ చార్జీలు పెంచాం.. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కేసీఆర్ చేసిన అప్పులను కొడుతూనే ఈ రాష్ట్ర ప్రజల యొక్క అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర పథకాలను అమల్లోకి తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతుంది. నాయకుడు అనేవారు తను నడుస్తూ తనతో పాటు ఇతరులను నడిపించేవాడు.. అలాంటి నిజమైన నాయకుడు మన సీఎం రేవంత్ రెడ్డి. రోజుకి 18 గంటలు పని చేస్తూ, తన మంత్రివర్గంతో కూడా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం అలుపెరుగని పనులు చేపిస్తూ శ్రామిక నాయకుడిగా పేరు పొందుతున్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పొరేషన్ పదవులు బీసీలకు ఎక్కువ సంఖ్యలో ఇస్తూ వారి యొక్క రాజకీయ ఉన్నతికి తోడ్పడుతున్నారు.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే మెరుగ్గా అభివృద్ధి చెందబోతుంది..స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి తన విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులు పేర్లతో 20వేల దొంగ ఓట్లను ఈ నియోజకవర్గంలో నమోదు చేపించి గెలిచానని సంబర పడుతుండు.ఈ నియోజకవర్గంలో ఏ పని చేయాలన్న ప్రోటోకాల్ అంటూ మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని అనుకుంటే ప్రజలే తిరగబడి సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన విజయోత్సవ మిగతా 2లో..




# బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపు...

**ఏటూరు నాగారం, డిసెంబర్ 07(జనంసాక్షి) :** ములుగు జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం ములుగు జిల్లా రెండవ మహాసభలు రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, బచ్చలి సౌమ్య అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నాగయ్య హాజరై మాట్లాడుతూ రాబోయే కాలంలో ములుగు జిల్లాలో ములుగు జిల్లా రైతులకు గోదావరి జలాలు అందించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలి, ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి, ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలి వలస ఆదివాసులకు పోడు పట్టాలి ఇవ్వాలి, వలస ఆదివాసులకు తాగునీరు విద్యుత్తు రోడ్డు సౌకర్యం మిగతా 2లో..

# ప్రజా శ్రేయస్సే ప్రధాన 'సంకల్పం'..

అందించేందుకు పాటుపడుతున్నట్లు చెప్పారు.

**అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి..**

భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. ఎస్ డి ఎఫ్ నిధులు ఏడు కోట్లు కేటాయించి స్కూళ్లకు మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్లు ఉండాలనే నేపంతో రూ.30 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. త్రాగునీటి సౌకర్యం మెరుగుపరచడం కోసం రూ.20 కోట్లు కేటాయించడం జరిగిందని, భూపాలపల్లి మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని, కోర్టు బిల్డింగ్ కు 87 కోట్లు మంజూరై పనులు నడుస్తున్నట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో భారీ వర్షాలు కురిసి నియోజకవర్గం లో 124 చెరువులు తెగిపోయాయని, రోడ్లు ధ్వంసం అయ్యాయని, పశువులు, మనుషులు కొట్టుకపోవడం జరిగిందన్నారు. వాటిని వారు పట్టించుకోకపోవడంతో తాను నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ. 29 కోట్ల 70 లక్షలు మంజూరు చేయించి శాశ్వత పనులు చేపట్టి సాగునీరుకు



ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందని తెలియజేశారు. రోడ్ల నిర్మాణం కోసం రూ.65 కోట్లు కేటాయించడం జరిగిందని, రూ.30 లక్షలతో హాస్పటల్ రోడ్డు కూడా నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. చిట్యాల మండలంలో లిఫ్టుల కోసం రెండు కోట్లు, ఇందిరాసాగర్ ప్రాజెక్టు మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించి సాగునీటికి ఇబ్బంది లేకుండా కృషి చేస్తానని అన్నారు. భూపాలపల్లి పట్టణంలో 6 కిలోమీటర్లు రింగ్ రోడ్డు వేయించేందుకు 300 కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వాటిని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడే అధికారులపై కఠినంగా వ్యవహరిస్తూ స్వచ్ఛమైన పాలన అందించేందుకు పాటుపడుతున్నామని, భూమాత పేరుతో రైతుల సమస్యలు తీర్చేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**గుట్టలకు, చెట్లకు రైతు భరోసా ఉండదు..**

అర్హులైన రైతులకే రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గుట్టలకు చెట్లకు వ్యాపారం చేసే వాళ్లకు రైతు భరోసా ఉండబోదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. అర్హులైన రైతులనే ఎంపిక చేసి రైతు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అదేవిధంగా రైతులకు సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తూ సహకారం అందిస్తుందని, రాబోయే ఉగాది నాటికి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వపరంగా అందించే సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేలా కృషి చేస్తూనే భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని, రాబోయే రోజుల్లో నిధులు అత్యధికంగా మంజూరు చేయించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గత పాలనలో దోపిడీయే

ఇన్చార్జ్ సిహెచ్ శ్రీనివాస్ గారు, పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి,లకావత్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ ,గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ నీలం పద్మ, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా ,ఎస్సి సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గంగం నరసింహారెడ్డి, జనగామ కౌన్సిలర్లు వంగాల కళ్యాణి మల్లారెడ్డి, గాదెపాక రామ్ చందర్ ,జక్కుల అనిత వేణు, మంత్రి సుమలత శ్రీశైలం, బోట్ల శ్రీను, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చి రెడ్డి,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బచ్చన్నపేట మండలం అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, నర్మెట మండల అధ్యక్షులు రాజాబోయిన లక్ష్మీనారాయణ, తరిగొప్పులు మండలం అధ్యక్షులు వగలబోయిన యాదగిరి,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, దూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, చేర్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, శ్రీధర్,మైనారిటీ నాయకులు జమల్ షరీఫ్, జాఫర్ షరీఫ్, కొల్లూరి శివ,బోట్ల నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్,జిల్లా ప్రెసిడెంట్ బోనాసి క్రాంతి ,అసెంబ్లీ ప్రెసిడెంట్ కర్క సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షులు ప్రకాశ్, ఎద్దు హరీష్ మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, రాజేశ్వరి ,చేర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వంగ జయ ముకుంద్, లింగాల గణపురం మండల అధ్యక్షురాలు శ్రీలత, మద్దూరు మండల మహిళ అధ్యక్షురాలు లలిత, మైనార్టీ నాయకురాలు మున్ని బేగం,శ్రీలత, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

ఏర్పాటు చేయాలని, ములుగు జిల్లాలో వివాదాస్పదంగా ఉన్న ఫారెస్ట్ రెవెన్యూ మధ్యన 40000 ఎకరాలు జాయింట్ సర్వే చేసి పేదలకు పట్టాలి ఇవ్వాలి. వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి. ఏటూరు నగరంలో రైతులు పండించిన మిర్చీని నిలువ చేయుటకు ఏజెన్సీ కేంద్రమైన ఏటూరునాగారంలో శీతల గిడ్డంగులు నిర్మించాలి. జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి మంగపేట మండలం లోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ స్థానంలో వెంటనే కొత్త ఫ్యాక్టరీ నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. అని డిమాండ్ చేశారు. లేదు ఈ సమస్యలపై ఆందోళ, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బందారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, ఎండి దావూద్, చిట్టిబాబు, వాసు, ఎండి గఫూర్, కుమ్మరి శీను, చిటమట రమేష్, యాకూబ్, అల్వాల్ ఐలయ్య, కావేరి సుధాకర్, దుగ్గి చిరంజీవి, గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి, తీగల ఆగిరెడ్డి, పసలకోటయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన అవసరం

● **కాగజ్ నగర్ సి.ఐ రాజేంద్రప్రసాద్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (జనం సాక్షి) :** విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి అని కా గజ్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో కళాజాత బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు సమాజంలో చోటు చేసుకుంటున్నా సామాజిక, ఆర్థిక, నేరాలకు సంబంధించిన అంశాలపై కళాకారులు పాటల ద్వారా వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకి ఎక్కువగా అవుతున్నాయని, వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్ చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలకు, విద్యార్థినిలకు సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే వారికి సహాయం చేయడానికి పోలీసులు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ షీ టీం బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఢీకొండ రమేష్, కళాజాత బృందం సభ్యులు రాజేందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే






**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో 25.89 లక్షలతో సీసీ రోడ్డు,స్కూల్ కపౌండ్ వాల్ నిర్మాణానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే వివేక్ మందమర్రి మండల పర్యటనలో భాగంగా మండలంలో ఒక కోటి 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఒక కోటి 57 లక్షల ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రైతు రుణమాఫీ ఒకే దఫాలో రెండులక్షల రైతు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇల్లు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని దానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆయన కోరారు.

**మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి**

**చెన్నూర్, డిసెంబర్ 7 (జనం సాక్షి) :** పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రామగుండం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెఘ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎమ్మెల్యే వివేక వెంకట్ స్వామిని శాలువాతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గంలోని పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని గ్రామాలలోని ప్రజలందరూ వినియోగించుకోవాలి అని కోరారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది గోదావరిఖని మంచిర్యాలకు చెందిన వైద్య బృందం పరీక్షల నిర్వహించారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు

**మహదేవపూర్, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయము 9:00 నుండి ప్రధానఅర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక స్వాములు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సుబ్రమణ్య స్వామి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి



సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గ్రామస్తులు భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి

**తొర్రూరు , డిసెంబర్ 7 (జనం సాక్షి) :** మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు కేశగాని వీరయ్య కల్లు గీత వృత్తి లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రమాదవ శత్తు తాటి చెట్టు పైనుండి జారీ పడడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు.మృతుడికి భార్య కనకతార తోపాటు కుమారులు సోమేశ్,మహేష్ లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దికొండ మధు గౌడ్ కోరారు.



# ఆటో యూనియన్ బంద్ విజయవంతం



**రేగొండ(గోరి కొత్తపల్లి) డిసెంబర్07(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో యూనియన్ బంద్ ఉమ్మడి రేగొండ మండలంలో విజయవంతమైంది.మండలంలోని శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంధును చేపట్టారు. ఆటో కార్మికులంతా బందులో పాల్గొని సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను నెరవేర్చక పోవడంతో ఆటోడ్రైవర్ల జీవన మృతి ఆందోళనకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చలేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఉచితంగా ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుల జీవనం గడవడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కనీసం రోజుకు కుటుంబ గడిచే పరిస్థితి లేదన్నారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా దేవాలయం 15వ వార్షికోత్సవం

- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర
- అయ్యప్ప మాలాధారణ భక్తుల పూజలు,మహా అన్నదానం



**గణపురం, డిసెంబర్7 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ గణంతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో శనివారం 15వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు వినయ్ కార్యక్రమాలను ప్రారంబించగా ఆలయ ధర్మకర్తలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు దుగ్యాల. ఆగమరావు అమృతమ్మ నారాయణరావు. స్వరూప రామచంద్రరావు రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి శశిధర్.వసుధ దంపతులు గణపురం మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన. ఓదేలు. పద్మ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు పలు సంఘాల మద్దతు



**నిర్మల్,డిసెంబర్07,(జనంసాక్షి):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు తమకు పేస్కెల్ అమలు చేయాలని కోరుతూ గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా శనివారం యూటీఫ్, పీఆర్టియూ యూనియన్ సంఘ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సంఘ నాయకులు పెంట ఆశోక్, తోట నరేంద్ర బాబులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి పే స్కెల్ అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల సమగ్ర శిక్ష ఉద్యోగులకు తమ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతామని అన్నారు. ఈదీక్షకు కుబీర్ మండల వైద్యాధికారి విజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు, పాల్గొన్నారు.

### బాధిత కుటుంబ సభ్యులను
## పరామర్శించిన బలరాం జాదవ్



**నెరడిగొండ డిసెంబర్7(జనంసాక్షి):**ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన కదం జ్ఞానేశ్వర్ కుమారుడు డాక్టర్ సందీప్(42) పది రోజుల క్రితం అకస్మాత్తుగా చనిపోయారనె విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని శనివారం రోజున బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.చనిపోవడానికి గల కారణంను అడిగి తెలుసుకున్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలి

- పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన వెలమ సంక్షేమ సంఘం నాయకులు



**పాలకుర్తి, డిసెంబర్ 07(జనంసాక్షి) :**వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పాలకుర్తి మండల వెలమ సంక్షేమ సంఘం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, వీరమనేని వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ ఓ ప్రజా ప్రతినిధి అయి ఉండి, వెలుమలను కులం పేరుతో దూషించడం సిగ్గుచేటని, తక్షణమే వెలమ కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాం డ్ చేశారు, వెలమ కులస్తులు ప్రజలకు సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటామని తెలిపారు,ఈ రోజు వెలమ కులస్తులను తిట్టిన ఎమ్మెల్యే శంకర్ రేపు ఏ కులాన్ని తిడతాడోనని ప్రశ్నించారు, తక్షణమే వెలమ కులస్తులకు క్షమాపణ చెప్పాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, వీరమనేని వెంకటేశ్వర్రావు, భుజంగా రావు, వేణు రావు, కళింగ రావు, రాజేశ్వర్ రావు, రమేష్ రావు, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత యాదవ మహాసభ సోషల్
## మీడియా మండల అధ్యక్షులుగా జక్కుల రాజు యాదవ్



**పాలకుర్తి, డిసెంబర్ 07 (జనంసాక్షి):** అఖిల భారత యాదవ మహాసభ సోషల్ మీడియా మండల అధ్యక్షు లుగా మండలంలోని ఈరవెన్ను గ్రా మానికి చెందిన జక్కుల రాజు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిం దని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సిద్ధి రాజ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జక్కుల రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజ్ యాదవ్, జిల్లా, మండల, యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# మహాలక్ష్మి పథకంతో మా జీవితాలు ఆగమయ్యాయి

- మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల ధర్నా
- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటోల బంద్



**గణపురం, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** మహాలక్ష్మి పథకంతో మా బతుకులు రోడ్డున పడ్డాయని గణపురం కాకతీయ ఆటో యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆటోల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బతుకులు మారుతాయని అనుకుంటే మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డా మన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశామని కానీ ఈరోజు మా పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఫ్రీ బస్సు ప్రయాణంతో ఆటోలో ఎవరు ఎక్కడ లేదని దీంతో ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని అన్నారు. తమ కుటుంబం గడవలేని పరిస్థితిలో ఉందని కనీసం ఆటోల ఫైనాన్స్ చెల్లించ లేకపోవడంతో పాటు ఇండ్ల కిరాయి కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా తమకు గౌరవ వేతనంగా ప్రతినెల 12 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయఆటో యూనియన్ గణపురం అధ్యక్షులు రామగిరి సంపత్ ఉపాధ్యక్షులు,మోష సభ్యులు టి రమణ,పి గోపి, కే రమేష్, జానయ్య,అజయ్, శంకర్, లక్ష్మణ స్వామి,గండి స్వామి, సుధాకర్, కొమురయ్య, ఐలయ్య, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 కోట్లతో నూతన రోడ్డు మంజూరు హర్షణీయం

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్టీ సెల్ అధ్యక్షులు రవీందర్ నాయక్



**రేగొండ,డిసెంబర్07(జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్ధారం గ్రామం నుండి రేగొండ మండలం రామన్నగూడెం తండా మీదుగా కోటంచ దేవస్థానం వంకు రూ.15 కోట్లతో నూతన రోడ్డుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు.అట్టి రోడ్డుకు అనుసంధానం చేస్తూ మండలంలోని రామన్నగూడెం తండా గ్రామం నుండి నూతన రోడ్డుకు రూ.మూడు కోట్లు మంజూరు చేసినందుకు గాను మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవీందర్ నాయక్ ఎమ్మెల్యే గండ్రకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే పాటు పడుతున్నారని ఆయన తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే గండ్రకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# తక్షణమే హాస్టల్ నిర్మాణం పూర్తి చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు




**భూపాలపల్లి, డిసెంబర్ 7 (జనంసాక్షి):**భారత విద్యార్థి ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బీసీ హాస్టల్స్ నిర్మాణం మధ్యలో ఆగినటువంటి బిల్డిం గ్స్‌ని ఈరోజు పరిశీలించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలన్నీ కళ్ళ ఎదుట కనిపి స్తున్న పట్టించుకోని అధికారులు . తక్షణమే హాస్టల్స్ నిర్మాణం వెంటనే పూర్తి చేసి చదువుకునే విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలి. లేనియెడల విద్యార్థులతోటి అందరితో కలిసి జిల్లా కేంద్ర ంలో పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ. రఘు పాల్గొన్నారు

# ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లేలా పరిపాలన సాగుతుంది

◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మల్హర్, డిసెంబర్ 07(జనంసాక్షి):** తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శనివారం మలహార్ రావు మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హమీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మా సిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, గోనె శ్రీనివాసరావు,జాగరి హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసి కల్పనా మొగిలి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్



**నిర్మల్ డిసెంబర్07,(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నిటినీ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ను రైతుల ఖాతాలో జమచేసిందని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వమని తెలిపారు.. రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీపీ జైసింగ్ ,జెడ్‌పీటిసి రాథోడ్ సోనియా సంతోష్ ,మాజీ సర్పంచ్ బాపయ్య ,రఫీ ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి ,మాజీ ఏఎంసీ చైర్మన్ లింగ రెడ్డి ,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ ,గంగా రెడ్డి ,లింగ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

◆ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు మేము వ్యతిరేకం కాము గానీ, 1994 ముందు రాష్ట్రంలో అప్పుడు ఉన్న జనాభాలో మాదిగలు 7 శాతం, ఇప్పుడు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతూనే ఉంది అని అన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయొచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేస్తానని అసెంబ్లీలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం జరిగిందని, మాదిగల జనాభా ప్రకారం విభజన చేసి ఏ జిల్లాలో ఎంతమంది మాదిగలు ఉన్నారు. అనే దానిని బట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో మాదిగలు 100కు 80 శాతం ఉంటే, మాలలు 100కు 20శాతం మంది ఉంటారని తెలిపారు. అన్ని లెక్కలు తీసి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 52 కులాలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణను అమలు చేయాలని కోరారు. వర్గీకరణ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, హైదరాబాదులో వర్గీకరణ సభ పెట్టబోతున్నమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైస ఉపేందర్, వీరేందర్, కిషోర్, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

## జాతీయలోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున

# కేసుల పరిష్కారం చేయాలి

◆ రాజీ మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి

◆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు



**జయశంకర్ భూపాలపల్లిబ్యూరో,(జనంసాక్షి):** జాతీయలోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలని, రాజీ మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో శనివారం పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు సమన్వయ సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ పద్నాలుగవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అనేది ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 07(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జాక్ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపు మేరకు ములుగు జిల్లా అన్ని యూనియన్ ఆటో డ్రైవర్లు ఓనర్స్ స్వచ్ఛంద బంద్ చేసి ములుగు డిఎల్ఆర్ గార్డెన్స్ నుండి ప్రభుత్వ వైద్యశాల వరకు ర్యాలీ తీయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఆటో కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీతో హెల్త్ కార్డులను జారీచేసి కార్పొరేట్ ఆసుపత్రులు చికిత్స అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందని అన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అందించే వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ములుగు జిల్లా ఇన్చార్జి వేల్పుల నరేష్, కన్వీనర్ జహీర్, తాడు ములుగు జిల్లాఅధ్యక్షుడు గట్ల వీరాస్వామి, ఉపాధ్యక్షుడు భద్రయ్య,కో కన్వీనర్ హరీష్, మల్లేష్, తిరుపతి, అన్ని యూనియన్‌ల ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు.

# శ్రీశైలంమల్లన్న సన్నిధిలో ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు



**గణపురం, డిసెంబర్ 7 (జనంసాక్షి):**మండలం లోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు శ్రీశైలం శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక దేవాలయంలో మూడు రోజులపాటు తమ సేవలను అందించినట్లు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్‌అన్నారు. ఆలయ సేవ నిర్వాహకులు శ్రీ లక్ష్మీ పర్యవేక్షణలో మూడు రోజులు సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్, పనికేల శివకృష్ణ, బండి రాజు, పనికేల వసంత, ఆకుల స్వర్ణలత, పాలకుర్తి పద్మ, పోశాల రాజక్క, బండి సంయుక్త ,గంపల మమత, అరుణ ,తిరుమల, శారదా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలి

◆ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్,(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాలి జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపా ణి అన్నారు.ముఖ్యమంత్రి కప్ 2024 లో భాగంగా మండలంలోని చాగల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ టీవీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో జరిగిన చాగల్ గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ సెలక్షన్స్‌కు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి క్రీడాకారుల ఉద్దేశించి క్రీడలలో పాల్గొనడం వలన కలిగే లాభాల గురించి వివరించారు.మండల స్థా యిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో చాగల్లు క్రీడాకారులు పాల్గొని గ్రామానికి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పాఠ శాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యుడు అంజి ౯ ఒడ్డి, ఉపాధ్యాయులు రంజిత్, ప్రసాద్, ప్రకాష్, శ్రీనివాస్, చాగల్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు చేపూరి ప్రభాకర్, కొంతం చిరంజీవి, పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు పెద్దపీట

- నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల డిసెంబర్ 7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు పెద్దపీట వేస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన ప్రజా పాలన విజయోత్సవ సభలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. మహిళలు బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి పరచాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి, రైతు రుణమాఫీ ,రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్య, వరి ధాన్యం కొనుగోలు, డ్వాక్రా, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. పట్టణాలకు దీటుగా గ్రామాలలో బీటీ రోడ్లను వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, రామ్ నర్సింహారెడ్డి, కత్తి వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ,మాజీ జెడ్పిటిసి సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, మధువంశీ కృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలకల రాయకుమురు. బుర్ర శ్రీనివాస్ గౌడ్, అల్లకొండ కుమార్, దొబ్బేట అనిల్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ



**మంగపేట డిసెంబర్ 07 (జనంసాక్షి) :** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని శనివారం దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) మహేందర్ జి దంపతులు. ముందుగా వారు ఆలయానికి చేరుకోగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతుల ఈశ్వరచంద్ర రామానుజన్ శర్మ లు మహేందర్ జి దంపతులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ మల్లేశ్వర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది అజయ్, శేషు, లక్ష్మీనారాయణ, నవీన్ లు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామివారి వార కళ్యాణం

**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 07 , ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రములోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానములో శనివారం రోజున శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణము అర్చకులు వేదమంత్రోచరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి కళ్యాణానంతరము అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, దేవాలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపెల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెసా చట్ట రూపకర్తను స్మరించుకున్న ఆదివాసీలు



**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 7(జనం సాక్షి) :** భూమి, అడవికి, ఆదివాసీలకు మధ్యను సర్కార్ ఎవరని నిలదీసిన బ్రహ్మ దేవ్ శర్మ 9వ వర్ధంతి సభ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బీడీ శర్మ కు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసీల ఆత్మ బంధువు, ఆదివాసీ హక్కుల గొంతుక బీడీ శర్మ అని ఆదివాసీ నాయకులు అన్నారు. బీడీ శర్మ ఆదివాసీల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. ఆదివాసీల స్వయం పాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. బీడీ శర్మ అడుగు జాడల్లో ఆదివాసీ సమాజం నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలంతా ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పక్షాన నిలబడితే, ప్రభుత్వం మాత్రం ఆదివాసీలను వంచన చేస్తోందన్నారు. వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి వెళ్లి పోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్, జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు రేగా గణేష్, కుంజ మహేష్, గోపి గోపినాథ్, మాంతయ్య, సికిందర్ పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేను తొలగించాలి

- వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అసెంబ్లీ నుండి వెంటనే తొలగించాలని వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్ రావు అన్నారు. వెలమ కులస్తులపై అనుచిత వాఖ్యలు చేసిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో శనివారం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలుసాని లక్ష్మీ నరసింహారావు లు మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులస్తులపై అనుచిత వాఖ్యలు చేయడాన్ని, వెలమ కులస్తులమంతా ముక్తకంఠంగా ఖండిస్తున్నామన్నారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే శంకర్ వెలమ కులస్తులకు క్షమాపణలు చెప్పాలని, లేనట్లయితే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మొకిరాల తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ లు పుల్లూరి బాబురావు, అయిలినేని నవీన్ కుమార్ రావు, సంఘం నాయకులు యాదగిరి రావు, మాజీ యంపిపి మలహల్ రావు, రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని జీనించుకోలేక మంత్రిపై ఆరోపణలు



**కాటారం డిసెంబర్ 7( జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని ప్రతి పక్ష నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి యాడది గడుస్తున్న శుభ సందర్భం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రజా సంక్షేమ పథకాల గురించి విజయోత్సవ వారోత్సవాల కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యం లో ప్రతి పక్ష నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు మంథని నియోజకవర్గం లో జరుగుతున్నట్టువంటూ అభివృద్ధి కార్యక్రమాలనీ ఓర్వలేక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారిపైన బురదజల్లే ప్రయత్నం చేస్తు రోజు పబ్బం గడుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో లో ప్రజా సంక్షేమన్ని మరిచి ప్రజా ధనాన్ని వృది చేసి రాష్ట్ర ఖజానానీ కాలి చేశారని ప్రజా ధనాన్ని ప్రాజెక్టు లా పేరిట దోచుకుని వేలాది కోట్లు కమిషన్ల పేరిట వెనకేసుకున్నారని తెలియజేశారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా 'కోడూరు'

**బచ్చన్నపేట డిసెంబర్ 7 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో ఆర్విఎం ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు ఐదువేల రూపాయలు సాయం అందించిన మానవత్వవాది కోడూరు శివకుమార్ గౌడ్. కొన్నే గ్రామంలోని పెద్దలు మాట్లాడుతూ రేకాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి సాయం చేసినందుకు కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్గా సిద్దిరాములు. చెవిటి శ్రీకాంత్.కుందారపు సంతోష్. గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం



**భీమదేవరపల్లి డిసెంబర్ 07(జనం సాక్షి) :** ప్రజాపాలన విజయ్ఎత్సవాలను పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో విజయ్ఎత్సవాల వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మహిళలు కాంగ్రెస్ నాయకులు డీజే పాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ చేసిన నృత్యలు. ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ముల్కనూర్ వెంకట సాయి గార్డెన్ లో ప్రజా పాలన విజయ్ఎత్సవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ హాజరై మాట్లాడారు. అందరి సమన్వయంతో ముందుకెళ్లాలని వారు సూచించారు. గ్రామ కమిటీలు తీర్మానం చేసి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యువజన యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ ముఖర్జీ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఆదరి రవీందర్,భీమ్ రెడ్డి, మంగ రామచంద్ర, గజ్జల సురేష్,పోగుల శ్రీకాంత్,గుడి కందుల రాజు,మాడుగుల సంపత్,బొల్లంపల్లి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కత్తుల రామచందర్ యాదవ్



**పాలకుర్తి డిసెంబర్ 07 (జనంసాక్షి) :** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఓయూ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కత్తుల రామచందర్ యాదవ్ శనివారం తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, కత్తుల రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉంటూ, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్‌గా క్రియాశీలకంగా ఉండీ, రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్య క్షునిగా, తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడిగా, ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు, ప్రస్తుతం యాధవ సంఘం విద్యావంతుల వేదిక జిల్లా నాయకుడిగా, వివిధ కార్యక్రమాల ద్వారా తనదైన శైలిలో పాలకుర్తి ప్రజలకు, యువతకు వివిధ రూపాలలో తోడ్పాటును అందిస్తున్న కత్తుల రాంచందర్ యాదవ్ బీసీ ల పట్ల రాహుల్ గాంధీ నిబద్ధత, అంకిత భావానికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలకు ఆకర్షితులై తెలంగాణ డిప్యూటీ సీఎం అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

# బిడి శర్మ 9వ వర్ధంతి వేడుకలు



**కొత్తగూడ డిసెంబర్ 7జనంసాక్షి :** పేసా చట్టం రూపకర్త ఆదివాసి హక్కుల కోసం పోరాడిన డా.బ్రహ్మదేవ్ శర్మ (బీడీ శర్మ) ఐఏఎస్ 09వర్ధంతిని ఘనంగా మండలంలోని గాంధీనగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ "మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మాట్లాడుతూ బి డి శర్మ 19 జూన్ 1931 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ మురాదాబాద్ లొ జన్మించాడు. 1956 సంవత్సరంలో బీడీ శర్మ ఐఏఎస్ గా ఎంపికయ్యారు. 1981 సంవత్సరంలో రాజీనామా చేసి 1991 సంవత్సరంలో పదవి విరమణ చేసి 1986 నుండి 1991 మధ్య కాలంలో షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల చివరి కమిషనర్ గా పని చేశారు. బ్రహ్మదేవ్ శర్మ( బీడీ శర్మగా సుప్రసిద్ధులు) 5,6 దశాబ్దాలపాటు ఈ దేశ పేద ప్రజల గురించి ముఖ్యంగా ఆదివాసుల కొరకు అహో రాత్రులు శ్రమించిన ఒక ఐఏఎస్ అధికారి. బస్తర్ కలెక్టర్ గా ఆయన చేసిన పనులను కథలు కథలుగా ప్రజలు ప్రాంతంలో చెబుతూ ఉంటే జానపద కథానాయకులు గుర్తుకొస్తారు. ఆయన పర్యావరణ రక్షణకు ఉద్యమించారు. 1968-1970 మధ్యప్రదేశ్ లోని బస్తర్ జిల్లాలో కలెక్టర్ గా పనిచేశారు. అక్కడ పనిచేస్తున్న సమయంలో ఆదివాసీ సమాజంతో విడదీయరాని బంధం ఏర్పడింది. 1991లో పదవి విరమణ చేసిన శర్మ బస్తర్ జిల్లాలోని ఆదివాసులకు మద్దతుగా పోరాటాన్ని మొదలుపెట్టారు. ఈ దేశ గిరిజనులు స్వేచ్ఛాయుత జీవితం రాజ్య,ఆధిపత్య అధికారానికి ముడి వేయడంతో గిరిజనులు ఎంత విలవిల కొట్టుకున్న ఆ బంధం నుంచి బయట పడలేక పోతున్నారని బాధపడేవారు. ఈ విషయాన్ని గురించి క్యాబినెట్లో ప్రధాన మంత్రులకు వివరించేవారు. వాళ్లతో వాదించేవారు. జాతీయ అంతర్జాతీయ వేదికల మీద సవాల్ చేసేవారు. విస్తృతంగా దాని గురించి రాసేవారు. ఎప్పుడు గిరిజనుల, పేదలు, రైతుల సంక్షేమం గురించి ఆలోచించే శర్మఎస్ టి కమిషన్ కమిషనర్ గా ఆయన ఇచ్చిన రిపోర్టు ఆదివాసులకు ఎంతో న్యాయం చేసిందని చెబుతారు. ఆయన డిసెంబర్ 7 2015 న మరణించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు జీవోలను క్లుప్తంగా తెలుసుకోవాలంటే సమాజం పట్ల జాతి పట్ల అవగాహన రావాలంటే ఆదివాసి యువత తుడుం దెబ్బలో చేరండి.

పేసా చట్టం నిబంధనలు : పేసా (షెడ్యూల్ ప్రాంత పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం)1996 ప్రకారం గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీరాజ్ స్థానిక పరిపాలన అధికారలు, సంస్కృతి సంప్రదాయాలు, మహిళా శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మద్యపాన నిషేధం,ఆదివాసుల భూమి హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక కు బి డి శర్మ కృషిచేసి" పేసా చట్టం " రావడానికి కృషి చేశారు. ఏజెన్సీలో 1960 వడ్డీ వ్యాపారం నిషేధం : వడ్డీ వ్యాపార నిబంధన 1960 ప్రకారం ఆదివాసులు అమాయకత్వాన్ని నిరక్షరశాతను ఆసరాగ చేసుకొని వడ్డీ వ్యాపారస్తులు చేస్తున్నటువంటి మోసాలను కూడా అరికట్టడానికి బీడీ శర్మ కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ డీలర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, పులి ప్రకాష్, మద్దెల నర్సయ్య,మల్లెల లక్ష్మయ్య, పాయం సూరయ్య, మద్దెల సారక్క,అరేం సంధ్య ఈవో అధ్యక్షురాలు, పాయం రమ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన



**పాలకుర్తి, డిసెంబరు 07 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నోటీస్ బోర్డుపై వార్డు వారిగా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పంచాయతీ ఎన్నికల కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేది లోపున ఆయా కార్యాలయాల్లో తెలపాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్ ఉన్నారు.

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కోయిల క్రాంతి



**రేగొండ, డిసెంబర్07 (జనం సాక్షి):** చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్,రేగొండ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ లను ఉమ్మడి రేగొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై,సీఐలకు మండల కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పన్నం రవి, పట్టేం శంకర్,రవీందర్ నాయక్,కోలేపక సాంబయ్య, యూత్ ఉపాధ్యక్షులు రాస ప్రశాంత్,యూత్ నాయకులు పున్నం,ప్రవీణ్,తరుణ్,భాస్కర్, స్వామి,కార్తీక్,శివ,రాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ స్థాపన కోసమే ప్రజానాట్యమండలి ఆటపాట



### సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**జనగామ ప్రతినిధి, డిసెంబర్ 07(జనంసాక్షి ):** డిసెంబర్ 27 -28 తేదీల్లో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం జనగామ జిల్లా 3 వ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదంగా నిర్వహించడం కోసం జనగామ జిల్లా కేంద్రంలో బాలాజీ నగర్ లో ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరాల్లో పాటలు డబ్బులు కోలాటం లాంటి ట్రైనింగు కళాకారులకు ఈ రెండు రోజులపాటు ఇవ్వడం జరుగుతుంది. ఈ రెండు రోజులపాటు జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలకు ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రచయిత కామ్రేడ్ సాంబరాజు యాదగిరి ప్రిన్సిపాల్ గా ఎవరిస్తారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో కనకా రెడ్డి వేముల ఆనంద్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు మట్టి మనుషులను ప్రజా పోరాటాలకు సిద్ధం చేసి దోపిడీ పీడనపై ప్రజలు తిరుగుబాటు చేసే విధంగా చైతన్యవంతమైన పాత్ర ప్రజానాట్యమండలి పోషిస్తుందన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించే విధంగా ప్రజానాట్యమండలి కళాకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజయేందర్ ఉపేందర్ బెల్లంకొండ వెంకటేష్ తోటి దేవదానంనాయకులు సుమ లలిత కళ్యాణి లింగం సురేష్ నాయక్ యాకయ్య ఎల్లయ్య రాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాలి నెలరోజులు!



**పర్వతగిరి, డిసెంబర్ 07 ( జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి శివారు దేవీలాల్ తండాలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నెల రోజుల క్రితం కాలిపోయిందని విద్యుత్ ఆఫీసర్లకు చెప్పినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తండా రైతులు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం ట్రాన్స్ఫార్ ను వ్యవసాయ పొలాల నుంచి తీసుకువచ్చి రోడ్డు వద్ద పెట్టినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ ఆఫీసర్లు పట్టించుకోవడంలేదని తాము యాసంగి సీజన్ నారు పోసుకొనుటకు ఇబ్బంది పడుతున్నామని, ఆఫీసర్లు ట్రాన్ఫార్ ఏర్పాటు విధ్యుత్ శాఖ పై అధికారులు శ్రద్ధ తీసుకొని ట్రాన్సపార్మర్ తొందరగా బావుల వద్ద అమర్చి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు..

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి డిసెంబర్ 07 (జనంసాక్షి)** మండలం లోని బొమ్మెర గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లెం నరేష్ సోదరుడి వివాహ వేడుకలకు శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సురేష్,పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు,



## అధిక సాంద్రత ప్రత్తి సాగు- అధిక రాబడికి సోపానం



**జనగామ ప్రతినిధి, డిసెంబర్ 07(జనంసాక్షి ):** ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని మాధాపురం గ్రామంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత ప్రత్తి సాగు పై రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం మరియు ప్రాజెక్టు వివరాలను రైతులకు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా సాగు విస్తరించాలన్నారు. మన రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఈ ప్రాజెక్ట్ అమలులో ఉందన్నారు. అధిక సాంద్రత ప్రత్తి సాగులో మొక్కల మధ్య మరియు వరుసల మధ్య దూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా విత్తుకోవాలన్నారు. అధిక సాంద్రత ప్రత్తి సాగులో, ఎకరానికి 25,000-35000 వరకు మొక్కల సంఖ్యను పాటిస్తూ వర్షాధారంగా ఎకరానికి 9-13 క్వింటాళ్ల దిగుబడిని పొందవచ్చన్నారు. ఈ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరానికి 5000-00 రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తుందన్నారు. ఈ పథకంలో చేరుటకు చిన్న మరియు సన్నకారు రైతులు అర్హులన్నారు. ఈ పద్ధతిలో ఒకేసారి ప్రత్తి ఏరడం వల్ల గులాబి రంగు కాయ తొలిచే పురుగు వల్ల నష్టం ఉండదన్నారు. శాస్త్రవేత్త కె.మమత మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగుకు వర్షాధార తేలిక నేలలు మరియు భూసారం తక్కువగా ఉండే చల్కా నేలలు చాలా అనుకూలమన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో ఒకేసారి పూత, కాయలు రావడం వలన, పంట తొందరగా (నవంబర్/డిసెంబర్ లో) చేతికి వస్తుందన్నారు. శాస్త్రవేత్త మధుశేఖర్ ప్రత్తిలో వాడాల్సిన ఎరువులకు సంబంధించిన అంశాలను వివరించారు. ఆ తరువాత దేవరుప్పుల మండల వ్యవసాయాధికారి దివ్య అధిక సాంద్రత ప్రత్తి పంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్, రాశి విత్తన కంపెనీ నుండి రాజి రెడ్డి, అంకుర్ విత్తన కంపెనీ నుండి సందీప్, దేశ్పాండే ఫౌండేషన్ నుండి నరేశ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్స్ వేణు, రూపా, విజయకాంత్, దేశ్పాండే ఫౌండేషన్ రైతులు, మాధాపురం, పడమటి తాండ, లకావత్ తాండ, దేవుడి తాండ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## జీపీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



**రేగొండ(గోరికొత్తపల్లి),డిసెంబర్07(జనం సాక్షి):** మండలంలోని బాలయ్యపల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలతో శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో చిన్న గ్రామ పంచాయతీ అయిన బాలయ్యపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉందని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. తండ్రి స్థానంలో ఉండి అడగకపోయినా తమ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తొట్ల కుమార్,మాజీ ఉపసర్పంచ్ రవీందర్,అనిల్, ఐలయ్య,శివకుమార్,వంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.